కలెక్టరేట్ వద్దకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో మామిళ్లకుంట క్రాస్ వద్ద పేదలతో కలిసి ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

హెచ్ఎన్ఎస్ఎస్‌కు.. హెచ్ఎల్‌సికి.. పెంచారు తగ్గించారు



- ఆధునీకరణకు నిధులు లేనట్టే
- ఉమ్మడి జిల్లాకు నిధులు నామమాత్రమే
- కూటమి తొలి బడ్జెట్‌పై జనం పెదవివిరుపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో హంద్రీనీవాకు నిధులు పెంచారు... తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు తగ్గించారు. ఆర్థికమంత్రిగా ఉన్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తొలిసారిగా ఆర్థిక బడ్జెట్‌ను శాసన సభలో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో అనంతపురం జిల్లాకు అధిక ప్రాధాన్యతనిస్తారని ఉమ్మడి అనంతపురం జిల్లావాసులు ఎదురు చూశారు. కాని ఆశించినంత నిధుల కేటాయింపులు పెంచలేదు. హంద్రీనీవాకు గతం కంటే కొంత ఎక్కువగా నిధులు కేటాయించారు.

హంద్రీనీవాకు నిధులు పెంపుదల

హంద్రీనీవా ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో రూ.2014.23 కోట్లు కేటాయించారు. అంతకు మునుపు ఈ ప్రాజెక్టుకు కేటాయించినది రూ.486.37 కోట్లు మాత్రమే. ఇందులో పనులకు కూడా నిధుల కేటాయింపులు చేసి ఉండటంతో కొంత వరకు పెండింగ్ పనులు ప్రారంభమయ్యేందుకు అవకాశముంది. హంద్రీనీవాకు సంబంధించి అంతకు మునుపు వైసిపి ప్రభుత్వ హయంలో పెద్దగా నిధులేమీ కేటాయించలేదు. దీంతో కాలువ వెడల్పుగానీ, ఇతర ప్రధానమైన ఎత్తిపోతల పథకాల పనులు ఆగి ఉన్నాయి. ఇక తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు ఈ ప్రభుత్వం కూడా పెద్దగా నిధులను కేటాయించలేదు. ఎగువ ప్రదాన కాలువ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. తక్షణం మరమ్మత్తులకు రూ.35 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వమూ ఉత్తర్వులిచ్చింది. అయితే బడ్జట్‌లో కేవలం రూ.26.68 కోట్లు మాత్రమే కేటాయించింది. దీంతో ఈ పనులు ముందుకు సాగుతాయా లేదా అన్నది చూడాల్సి ఉంది.

ఎస్కేయుకు పెంచారు-జెఎన్‌టియుకి తగ్గించారు..!

విద్యా శాఖకు కేటాయించిన బడ్జెట్‌లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి నిధుల కేటాయింపులు పెంచారు. అనంతపురం జెఎన్‌టియుకు నిధుల కేటాయింపులు తగ్గించారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 2023-24 బడ్జెట్‌లో రూ.83.26 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.100.13 కోట్లు కేటాయించారు. జెఎన్‌టియుకు ఆ ఏడాది రూ65.55 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.58.97 కోట్లే కేటాయించారు.

హామీల అమలుపై స్పష్టత లేదు..

కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో బడ్జెట్‌లో కనీస ప్రస్తావన చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే. జిల్లా సాగునీటి వనరుల అభివద్ధి కోసం ఏడు వేల కోట్లు కేటాయించే విషయంలో స్పష్టత లేదు. దళితులు, మహిళలు, మైనార్టీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయించడం అన్యాయం. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు హామీల గురించి ప్రస్తావించలేదు. సంక్షేమ పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం గురించి ఘనంగా చెప్పిన ఆర్థిక మంత్రి మహిళకు ఉచిత బస్ ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని చెప్పారేతప్ప, సుపర్-6లో భాగమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటివి ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం ఆయా తరగతులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. పంటల బీమా స్వచ్ఛంద నమోదు అన్న ఆకర్షణీయ మాటల వెనుక ఇప్పటివరకున్న ఉచిత బీమా ఇకపై రైతు ప్రీమియం చెల్లిస్తేనే అమలవుతుందన్న విషయాన్ని దాచిపెట్టడం అన్నదాతను మభ్యపుచ్చడమే అవుతుంది. మెగా డీఎస్సీపైనా బడ్జెట్‌లో స్పష్టత లేదు. బడ్జెట్‌లో చార్జీల తగ్గింపు గురించి ప్రస్తావనే చేయకపోవడం విడ్డూరం.

వి.రాంభూపాల్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు.

సూపర్ ఛీటింగ్

చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని చెప్పి ఎన్నికల తరువాత సూపర్ మోసం చేస్తున్నారు. వారిచ్చిన హామీలకు తగ్గట్టు బడ్జెట్ కేటాయింపుల్లేవు. రాష్ట్రంలో 51 లక్షల మందికిపైగా అన్నదాతలులున్నారు. వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇవ్వాలంటే రూ.10 వేల కోట్లు అవసరమవుతాయి. అయితే బడ్జెట్‌లో రూ4400 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం పథకానికి రూ.13 వేల కోట్లు నిధులు అవసరమవతాయి. కాని రూ.4500 కోట్లు కేటాయించారు. ఇక నిరుద్యోగ భృతి ప్రస్వాన లేదు. మహిళాశక్తికి కేటాయింపుల్లేవు. సాగునీటికి కేటాయింపులు నామమాత్రంగానే జరిగాయి. ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసే బడ్జెట్‌లగానే ఉంది.

అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు.

హామీలకు తగ్గట్టు బడ్జెట్ లేదు..

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన బడ్జెట్‌లో కనిపించలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అంశం లేదు. నిరుద్యోగ భృతి ప్రస్తావనలేదు. ఇలా ఇచ్చిన హామీల అమలుకు తగ్గట్టు బడ్జెట్ కేటాయింపుల్లేవు. జిల్లాలోని సాగునీటికి కేటాయింపులు నామమాత్రంగానే జరిగాయి.

జాఫర్, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి.

అడ్డగింతలు.. అరెస్టులు..!

- పుట్టపర్తిలో పేదలను అడ్డుకున్న పోలీసులు
- సిపిఎం నాయకుల అరెస్టులు
- మామిళ్లకుంట క్రాస్ వద్ద రాస్తారోకో

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్‌ను రాస్తారోకో ప్రాంతం నుంచి బలవంతంగా తీసుకెళ్తున్న పోలీసులు

పోలీసుల అడ్డగింతలు.. అరెస్టులతో పుట్టపర్తి అట్టుడికింది. హిందూపురంలో పేదలు వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి సమయంలో తొలగించడంపై సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ వద్దకు వస్తున్న పేదలను పోలీసుల మామిళ్లకుంట క్రాస్ వద్ద అడ్డుకున్నారు. అంతకుమునుపే పుట్టపర్తికి వస్తున్న పలువురు సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు. పేదలు సిపిఎం నాయకుల పట్ల పోలీసుల వ్యవహరించిన తీరును పలువురు ఖండించారు.

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్, పుట్టపర్తి రూరల్

హిందూపురం మండలం కొర్లకుంట గ్రామంలో ఖాళీగా ఉన్న భూమిలో నిరుపేద దళిత, బలహీనవర్గాలు, మైనార్టీలు సుమారు 400 మంది సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారు. ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి అధికారులు జెసిబిలను తీసుకెళ్లి ఈ గుడిసెలను మొత్తం నేలమట్టం చేశారు. ఈసమస్యపై గత మూడు రోజుల నుంచి పేదలు ఆందోళనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో పేదలు శ్రీసత్యసాయి కలెక్టరేట్ ఎదుట ధర్నాకు పిలుపునిచ్చారు. పేదలు కలెక్టరేట్‌కు ర్యాలీగా బయల్దేరారు. అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు మామిళ్లకుంట క్రాస్ వద్ద వారిని అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, సిపిఎం నాయకుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. పేదలకు జరిగిన అన్యాయాన్ని అధికారులకు తెలుపుదామని వెళ్తుంటే ఇలా అడ్డుకోవడం తగదని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు సిపిఎం నాయకులతో చర్చలు జరిపారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు 15 మందికి అనుమతి ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, నాయకులు జెడ్పి శ్రీనివాసులు, జిఎల్.నరసింహులు, లక్ష్మీనారాయణ, పెద్దన్న, ప్రవీణ్ తదితరులు పేదలతో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లారు. అక్కడ కలెక్టర్ టిఎస్.చేతన్‌ను కలిసి పేదల సమస్యలను తెలియజేశారు.

పేదల గుడిసెల కూల్చివేత దుర్మార్గం
సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

హిందూపురం పట్టణ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో పేదల వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి సమయంలో అధికారులు జెసిబిలతో నేలమట్టం చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. కలెక్టర్‌తో ఆయన మాట్లాడుతూ నివాస స్థలం లేని పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే అధికారులు అర్ధరాత్రి సమయంలో కూల్చివేశారన్నారు. స్పందించి పేదలకు న్యాయం చేసేలా అదే స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ఎస్‌పి.రత్నను సిపిఎం నాయకులు కలిసి పేదలకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

పోలీసుల నిర్బంధంలో జి.ఓబులు

పేదల ఆందోళన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.ఓబులును పోలీసులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. కలెక్టరేట్ వద్దకు వెళ్తున్న ఆయన్ను కొత్తచెరువు వద్ద పోలీసులు అడ్డగించి నిర్బంధంలోకి తీసుకున్నారు. మధ్యాహ్నం వరకు పోలీసు స్టేషన్‌లోనే ఉంచుకుని అనంతరం విడుదల చేశారు. ఓబులు అరెస్టును సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ హిందూపురంలో పేదల గుడిసెలను కూల్చివేయడం దారుణం అన్నారు. పేదలు గుడిసెలు కూల్చివేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం సిపిఎం నాయకులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే అన్నారు. బస్సులో వస్తున్న తనను మామిళ్లకుంటపల్లి క్రాస్ వద్ద బస్సు ఆపి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొత్తచెరువు, ధర్మవరం, అనంతపురం పోలీస్ స్టేషన్లకు తరలించారని తెలిపారు. పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, నాయకులు లక్ష్మీనారాయణ, జిఎల్.నరసింహులు, రమేష్, పెడబల్లి బాబా, సాంబశివ, సౌభాగ్య, పైపల్లి గంగాధర్ పాల్గొన్నారు.

అదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

గ్రామసభలతో భూ సమస్యలకు పరిష్కారం
కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను నిర్వహించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 253 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, సిపిఒ విజయ్ కుమార్, డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్, డిపిఒ సమత, ల్యాండ్ సర్వే ఏడీ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై అలాగే స్వర్ణాంధ్ర 2047 అమలుపై ప్రణాళికలు నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గహ నిర్మాణం, పింఛన్లు, పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు, ఉపాధి పనులు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీదారునికి సంబంధిత జిల్లా అధికారి ఫోన్ చేసి సమస్య పరిష్కారం గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. ఏపి శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో హిందూపురంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో, పరిశీలించి నివేదికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఎంహెచ్ఒ మంజువాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వన్యప్రాణులకు రక్షణ కరువు
పట్టించుకోని అటవీశాఖ అధికారులు

మృతి చెందిన చిరుత

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గ వ్యాప్తంగా వన్యప్రాణులకు రక్షణ కరువు అవుతోంది. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి వచ్చిందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సోమవారం ఉదయం పట్టణ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని చిరుతపులి మరణించింది. గతంలో రేంజర్‌గా పనిచేస్తున్న అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ వన్యప్రాణులను సంరక్షణ చర్యలు చేపట్టేవారు. ప్రస్తుతం పనిచేస్తున్న అటవీశాఖ అధికారులు, రేంజర్ సరైన చర్యలు తీసుకోకపోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా వన్యప్రాణులకు రక్షణ కరువై ప్రాణాలు పోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో అటవీశాఖ అధికారులు ఉన్నారా లేదా అన్న అశ్చర్యం కూడా ప్రజల్లో నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

భారతరత్న దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఎంతో ఆదర్శనీయమైనదని టిఎస్.చేతన్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని స్థానిక సాయి ఆరామం అతిథి గృహంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కృష్ణప్ప, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, ఎంఇఒ ఖాదర్ వలి, ఎస్ఎస్ఏ ఎంఒ అబ్దుల్ మాలిక్, మైనార్టీ సంక్షేమ శాఖ వార్డెన్ రఫీ, వక్ఫ్ బోర్డ్ ఇన్స్‌పెక్టర్ రహీం హుస్సేన్, మధుసూదన్ రెడ్డి, పర్వీన్ భాను, రాష్ట్ర మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, అబ్దుల్, కెఎస్ఎస్ బి.నజర్ హుస్సేన్, ఉర్దూ అకాడమీ షామీర్ బాషా, ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.

కలాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్

ఎస్పీ కార్యాలయంలో..

పుట్టపర్తి రూరల్ : అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఎస్పీ వి.రత్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. అబుల్ కలాం సేవలను ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐలు వలి, మహేష్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిపిఒ ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలను అరికట్టాలి : జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జెసి అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా మాతా, శిశు మరణాలను అరికట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం డిఎంహెచ్ఒ మంజువాణి ఆధ్వర్యంలో జిల్లాలో జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సంభవించిన మాతా శిశు మరణాలపై వైద్యులు, సిబ్బందితో సమీక్ష, సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఒ మంజువాణి, డిసిహెచ్ఒ తిపేంద్రనాయక్, డిఐఒ నాగేంద్రనాయక్, గైనకాలజిస్ట్ శారదాదేవి, డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్విసాల్మన్, తదితరులు పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ ఈ మూడు నెలల్లో 6 మాత, 11 శిశు మరణాలు సంభవించాయని, అందుకు గల కారణాలు తెలుసుకుని ఇకపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు అందించే న్యూట్రిషన్ ఫుడ్‌ను వారు సంపూర్ణంగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి, వైద్య అధికారులు, సూపర్వైజర్, ఎఎన్ఎం, ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ సొసైటీలు ఏర్పాటు చేయాలి : జెసి

జిల్లాలో కొత్తగా మల్టీపర్పస్ సొసైటీలు ఏర్పాటు చేసేందుకు ముందస్తు ప్రణాళిక చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం సాయంత్రం నాబార్డ్, సహకార, మత్స్య, పశుసంవర్ధక, తదితర శాఖ అధికారు లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. జెసి మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నేతృ త్వంలో రాష్ట్రంలో సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి 'సహకార్ సే సమృద్ధి' అనే ధ్యేయంతో వ్యవసాయ, పాల, మత్స్య బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. కేంద్రం నిర్దేశించిన గడువులోపు మల్టీపర్పస్ సొసైటీలను ఏర్పాటు చేయాలని అందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని జెసిని ఆదేశించారు. సమావేశంలో నాబార్డ్ డిడిఎం అనురాధ, డిసిఒ కృష్ణానాయక్, సిఇఒ ఆంజనేయులు, డిపిడిఎం ఆప్కాబ్ తేజస్విని, మత్స్య శాఖ ఎడి చంద్రశేఖర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ డిఎహెచ్ఒ డా.శ్రీనివాసన్, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా శెట్టిపి జయచంద్రారెడ్డి

శెట్టిపి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా శెట్టిపి జయచంద్రారెడ్డి ఎన్నిక అయ్యారు. రామగిరి మండలం గంతి మర్రి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న ఈయన 3వ సారి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు కదిరి పట్టణంలో నిర్వహించిన సత్యసాయి జిల్లా స్వర్ణోత్సవ మహాసభల్లో ఈయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం యుటిఎఫ్ కొనసాగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అపరిష్కృతమైన ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా వ్యాప్త యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈయన ఎంపిక పట్ల రామగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివయ్య, వినయ్ కుమార్, నాయకులు సకల చంద్రశేఖర్, సురేష్, గోపాల్ రెడ్డి, మల్లేష్, మల్లికార్జున, ఆదినారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

నిరసన తెలుపుతున్న సిపిఎం, వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-రొద్దం

మండలం లోని కోగిర, కంబాలపల్లి, శ్యాపురం, బీదనపల్లి, బొక్కసంపల్లి గ్రామాల పేదలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ నాగేంద్రకు వినతిపత్రం ఇచ్చారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ కోగిర రెవెన్యూ పొలంలోని ప్రభుత్వ భూమిలో సుమారు 200 మంది 15 ఏళ్లుగా పంటలు సాగు చేసుకొంటున్నారన్నారు. అసైన్మెంట్ చట్టం ప్రకారం వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ ఆ భూమి అటవీ శాఖకు సంబంధించి నదని, సర్వే చేయించి విచారణ చేపట్టి అర్జీ ఇచ్చిన ప్రతి పేద రైతుకు పట్టాలు ఇస్తామన్నారు. అయితే వ్యకాసం నాయకులు ఫోన్ ద్వారా అటవీ శాఖ అధికారిని సంప్రదించగా రైతులు సాగు చేస్తున్న భూమికి అటవీ భూమికి చాలా దూరం ఉందన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా సభ్యులు నారాయణ, వెంకట్రాముడు, నరసింహులు, రామాంజనేయులు, నిర్మల, శారద, అంజనప్ప, రామాంజనమ్మ, భూమిలేని నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్, అధికారులు

14 నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ నివారణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి ఇంటి వద్దనే క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేస్తారు. అందుకు సంబంధించిన గోడపత్రికను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఉచితంగా చేయనున్న స్క్రీనింగ్ పరీక్షలకు ప్రజలు సహకరించాలన్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ 'స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యం' నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించి జబ్బు రాకముందే జాగ్రత్తలు తీసుకో వాలని తెలిపారు. ఆర్‌బిఎస్‌కెలోని చైల్డ్ స్క్రీనింగ్‌కు సంబంధించి హెల్త్ కార్డును కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీ సిఎం, జిల్లా మంత్రులు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, డిపిఒ సమిత, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతిబాయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జిసి.నరేష్

ప్రజాశక్తి-రొద్దం

జిసి.నరేష్‌కుమార్

గంగాధర

ఇటీవల కదిరిలో జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీని ఎన్నుకు న్నారు. అందులో జిల్లా కార్యదర్శిగా మండలంలోని కంచిసముద్రం ఎంపిపి స్కూల్ ఉపాధ్యాయుడు జిసి.నరేష్ కుమార్‌ను, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా కంబాలపల్లి ఎంపియుపి పాఠశాలలో పనిచేస్తున్న సానిపల్లి గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలి పారు. జిల్లా కార్యదర్శి జిసి.నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించాలని, బకాయిలు చెల్లించాలని, డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసేంత వరకూ యుటిఎఫ్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

జనసేనలో వైసిపి కౌన్సిలర్లు చేరిక

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ధర్మవరం నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ధర్మవరం మున్సిపాలిటీకి చెందిన వైసిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు జనసేన పార్టీలో చేరగా పవన్ కళ్యాణ్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానిం చారు. చేరిన వారిలో 31, 28, 12 వార్డుల కౌన్సిలర్లు ఎం.రమణమ్మ, సరితాల ఆశాబి, తొండమల ఉమాదేవి, 12, 13 వార్డుల మాజీ కౌన్సిలర్లు పి.రమాదేవి, డిష్ రాజు, 31, 28, 12 వార్డుల ఇన్‌ఛార్జులు తోపుదుర్తి వెంకటరాముడు, సరితాల మహమ్మద్ భాషా, తొండమాల రవి, సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ తొండమాల నాగార్జున, తొండమాల సోమశేఖర్ చేరారు. వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ విధానాలు, వైఖరి నచ్చక వైసిపిని వీడామన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి, ఆయన నాయకత్వం లో చిలకం అడుగుజాడల్లో ప్రజాసేవ చేయడానికి జనసేన పార్టీలో చేరామన్నారు.

నరక ప్రయాణం ఇంకెన్నాళ్లు.. ?

రొద్దం : ఈ నరక ప్రయాణం ఇంకెన్నాళ్లు అని మండలంలోని పెన్నా నది పరివాహక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గత పది రోజులుగా పరిగి చెరువు మరువ పారి నీరు పెన్నా నదిలో ప్రవహిస్తోంది. దీంతో నది పరివాహక గ్రామాలైన చిన్నమంతూరు, దందేపల్లి, కళ్లకుంట, నల్లూరు, కందుకూరుపల్లి, చిన్నకోడిపల్లి, తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. వాహనదారులు ఈ నీటి ప్రవాహం దాటే సమయంలో నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు, పెద్ద వాహనాలు ఇసుకలో ఇరుక్కుంటున్నాయని వాపోతున్నారు.

చిన్న కోడిపల్లి వద్ద పెన్నా నది దాటేందుకు వాహనదారుల అవస్థలు

చిన్న పీర్లచావిడి నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-బత్తలపల్లి

పీర్లచావిడికి భూమిపూజ చేస్తున్న హర్ష

మండలంలోని తాడిమర్రి గ్రామం చిన్న పీర్ల చావిడి నిర్మాణానికి సోమవారం ముంటిమడుగు హర్ష ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. అనంతరం మిఠాయిలు, మిక్చర్ పొట్లాలు పంపిణీ చేశారు. అనంతపురం నగరానికి చెందిన దాత షెక్షావలి సహకారంతో నిర్మాణం చేపడుతున్నట్లు ముల్లాసాబ్ అలీ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంటిమడుగు వినోద్‌కుమార్, వై.మురళిగౌడ్, శంకర్, ప్రవీణ్‌కుమార్, బండారు బద్రీనాథ్ , షెక్షావలి, పారు, జుబేద్, తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల సభ్యులకు చదువు నేర్పించాలి

ప్రజాశక్తి-బత్తలపల్లి

పొదుపు సంఘాల్లోని ప్రతి సభ్యురాలికి చదవడం, రాయడం నేర్పించాలని అధికారులు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమ వారం ఎంపిడిఒ నరసింహనాయుడు అధ్యక్షతన ఉల్లాస్ (యుఎల్ఎల్ఎఎస్– అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్.. లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ)పై మండలంలోని వాలంటీర్లు, టీచర్స్, వీఓఏలు, సీసీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తహశీల్దార్ స్వర్ణలత, ఎంఇఒ చాముండేశ్వరి, వయోజన విద్య అధికారి జనార్ధన్‌గౌడ్, పర్యవేక్షకులు వెంకటరమణ, వెలుగు ఎపిఎం సుదర్శన్‌రాజు, శోభ, ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, శ్రీనివాసులు హాజరై ఉల్లాస్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఒక వాలంటీర్ పది మంది నిరక్షరాస్యులను బ్యాచ్‌గా చేసుకొని రోజూ సాయంత్రం 2 గంటల పాటు చదవడం, రాయడం నేర్పించాలన్నారు. అలాగే సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన కల్పించాలన్నారు. 2025 మార్చి 15 నాటికి పూర్తి చేయాలన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ నరసింహనాయుడు

అబుల్ కలాం జీవితం ఆదర్శప్రాయం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ప్రతి విద్యార్థికీ ఆదర్శనీయమని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సోమవారం ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ముఖ్య అతిథులు ఖలందర్, ఎంఇఒ రమణప్ప హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అబుల్ కలాం ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఒ ఫకృబి, ఇందుకూరు బాషా, కో ఆప్షన్ సభ్యులు జిసి.బాలమని, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నిస్సార్అహ్మద్, టీడీపీ మైనారిటీ నాయకులు అమీర్, ఇన్‌ఛార్జి హెచ్ఎం పీరూనాయక్, ఉపాధ్యాయుల షబ్బీర్, సైపుల్లా, గంగరాజు, నాయకులు సరితాల షబ్బీర్, చింతపండు హైదర్‌వలి, ఇర్ఫాన్, యాసిన్, ముస్తాక్, మైను, పాల్గొన్నారు.

ఘనంగా మైనార్టీ వెల్ఫేర్ డే

ధర్మవరం రూరల్ : మైనార్టీ వెల్ఫేర్ డే సందర్భంగా పట్టణంలోని కోట ప్రభుత్వ మున్సిపల్ హైస్కూల్‌లో ముస్లిం మైనారిటీ డెవలప్‌మెంట్ అసోషియేషన్(ఎంఎండిఎ) ఆధ్వర్యంలో 'మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచిపెట్టారు. ఎంఎండిఎ నాయకులు మాట్లాడు తూ ప్రతి ఒక్కరు బాగా చదువుకుని మౌలానా అబుల్ కలామ్ చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిద్దామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్, నియోజకవర్గం అధ్యక్షుడు సయ్యద్ దాదాపీర్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఫారూఖ్, మదీనా మసీదు కమిటీ సభ్యులు ఇనాయతుల్లా, శామీర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

పెనుకొండ : స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఘనగిరి స్కూల్‌లో ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ ఇలియాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

జాతీయ విద్యా దినోత్సవంలో వక్తలు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గోరంట్ల : పట్టణంలోని ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ భక్తవత్సలం మాట్లాడుతూ ఆజాద్ గొప్ప విద్యా వేత్త అన్నారు. ఆయన విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, రఘునాథ్‌రెడ్డి, బాలమోహన్, అధ్యాపకులు శాంతి, శ్వేత, ధనమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని జాతీయ విద్య, మైనార్టీ సంక్షేమ దినోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కదిరి ఆజాద్ హాస్పిటల్ డాక్టర్ ఇస్మాయిల్ ఆజాద్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి డాక్టర్ ఇస్మాయిల్ ఆజాద్, ఉపాధ్యాయుడు తాహేర్‌అలీ, హెచ్ఎం సిద్ధారెడ్డి బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒలు కృష్ణా నాయక్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ అలీ, గంగాధర్, చిన్నప్పయ్య, విశ్వనాథరెడ్డి, రాణి, పిఇటిలు హరి, పాపారాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం : మంత్రి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య కోసం రూ. 18,421 కోట్లు కేటాయించడం హర్షణీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ బడ్జెట్ కేటాయింపులో 23 శాతం పెరిగినట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల, ఉన్నత విద్య తర్వాత ఆరోగ్య రంగానికి అత్యధికంగా కేటాయించడం ద్వారా ప్రజారోగ్య సంరక్షణ కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధా న్యత ఇస్తుందో అర్థమవుతుందన్నారు. ఇకపై రాష్ట్రంలోని వైద్య సేవలు మరింత మెరుగు పడతాయన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కదిరి టౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సిఎం చంద్రబాబు పెద్దపేట వేశారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యాశాఖ, జల వనరుల శాఖ, అన్నదాతలు, గ్రామీణ, పట్టణ అభివృద్ధి, రోడ్ల భవనాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఈ 5 నెలల్లోనే హామీలను నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. జగన్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానాన్ని గాలికి వదిలేసి ప్రజలను దగా చేసిందన్నారు.

సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-లేపాక్షి

రైతులు పంటల సాగులో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్ సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం హిందూపురం ఎడిఎ అధ్యక్షతన పొలంబడిపై గ్రూపు సభ్యులు, లేపాక్షి, హిందూపురం, చిలమత్తూరు, గోరంట్ల, పరిగి మండలాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఎడిఎ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను అవగాహన కల్పించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అన్నారు. సీడ్ సర్టిఫికేషన్ అధికారి సునీల్ మాట్లాడుతూ పొలంబడిలో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు పంట దిగుబడిని సిరివరం కంబాల రాయుడు సంఘం ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయ అధికారులు మాట్లాడు తూ పురుగుమందులు తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి ఎలా సాధించాలో రైతులకు వివరించారు. అలాగే భూసార పరీక్షల మేరకు ఎరువుల వాడకం, విత్తనశుద్ధి, సమగ్ర పోషకాల వాడకంపై తెలిపారు. సమావేశంలో ఐదు మండలాల ఏవోలు సురేంద్రనాయక్, విజయభారతి, వంశీకృష్ణ, మునికృష్ణ, ఎఇఒ పుష్ప, కంబాలరాయుడు సొసైటీ ఛైర్మన్ రఘునాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాలప్ప, గ్రూపు సిఇఒ హరినాథ్, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ అల్తాఫ్‌అలీఖాన్

బాబయ్యస్వామి దర్గా పీఠాధిపతి సేవలకు గుర్తింపు

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పట్టణంలోని బాబాయ్యస్వామి దర్గా పీఠాధిపతి తాజ్‌బాబాకు అరుదైన గౌరవం దక్కింది. జాతీ య సమైక్యత, మతసామరస్యంపై తాజ్ బాబా బృందం 41 రోజుల పాటు ఆంధ్ర, కర్ణాటక, తమిళ నాడు ప్రాంతాల్లో పాదయాత్రగా సమాజానికి స్ఫూర్తినిచ్చే ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. తాజ్ బాబా సేవలను మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుర్తించి గౌరవించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మైనార్టీ సంక్షేమం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా తాజ్‌బాబా తరపున ఆయన కుమారుడు నజర్‌హుసేనిని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిఇఒ కృష్ణయ్య, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీన్ భాను, రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు మహమ్మద్ రఫీ, జనసేన నాయకులు అబ్దుల్, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ రెహమాన్, ఎస్ఎస్ఎ ఎఎంఒ అబ్దుల్ మాలిక్ తదితరులు ఘనంగా సన్మానించారు.



జ్ఞాపికతో సత్కరిస్తున్న మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు

పోస్టల్ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-బత్తలపల్లి

పోస్టల్ పథకాలు, గ్రామీణ తపాలా జీవిత బీమాపై ప్రజలకు అవగాహన కల్పించాలని హిందూ పురం పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ సూచించారు. పిఎస్ఐ, ఆర్‌పిఎల్‌పి, పిఒఎస్‌బి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం బత్తలపల్లిలో పోస్టల్ సిబ్బంది, ఆర్‌డి ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పోస్టాఫీసులో ఉన్న పథకాలను వివరించాలన్నారు. ఖాతాదారులు పోస్టాఫీసులో డబ్బులు కట్టిన వెంటనే బ్యాలెన్స్ సరిచూసుకోవాలని సూచించారు. ఐపిపిబి స్కీంను విరివిగా ఉపయోగించు కోవా లని, డిజిటల్ లావాదేవీలు ఎక్కువ శాతం జరగాలన్నారు. ఏ రోజు వచ్చిన ఉత్తరాలను ఆ రోజే కచ్చితంగా బట్వాడా జరగాలని ఆదేశించారు. పిఒఎస్‌వఇ అకౌంట్‌కు సెల్‌ఫోన్ నెంబర్‌ను లింక్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌పిఎం కమ్మన్న, శివ, గిరీష్, బుద్రన్న, ప్రకాష్, పోస్టల్ సిబ్బంది, ఆర్‌డి ఏజెంట్లు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను వివరిస్తున్న సూపరింటెండెంట్ విజయ్‌కుమార్

పగిలిన ఆర్టీసీ బస్సు టైరు..

ప్రజాశక్తి-రొద్దం

ఆర్టీసీ టైరును పరిశీలిస్తున్న డ్రైవర్

మండలంలోని పెనుకొండ–పావగడ ప్రధాన రహదారిలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ మలుపు వద్ద సోమవారం మధ్యాహ్నం పెనుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు టైరు పగిలి పోయింది. వివరాలు.. ఆర్టీసీ బస్సు మధ్యాహం పెనుకొండ వైపు నుంచి వస్తుండగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని మలుపు వద్దకు రాగానే ముందు టైరు పగిలిపోయింది. ఈ టైర్లు ట్యూబ్ లెస్ కావడంతో అరిగి పోయి వేడికి పగిలిపోయి రిమ్ము నేలపై కూర్చొంది. ఆ సమయంలో బస్సులో 14 మంది ప్రయాణికులు ఉన్నారు. కానీ ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

15న శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం

ఈవో వెంకటేశులు

ధర్మవరం రూరల్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, అన్నమయ్య సేవామండలి కమిటీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన టిటిడి సభ్యులు రాజు

ప్రజాశక్తి-మడకశిర

మంత్రి లోకేష్‌ను సన్మానిస్తున్న రాజు

అమరావతిలోని సచివాలయంలో సోమవా రం మంత్రి నారా లోకేష్‌ను టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎస్.రాజు ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఆయన మంత్రికి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసి, శాలువాతో సన్మానించారు. తనపై నమ్మకంతో టిటిడి బోర్డు మెంబర్‌గా ఎంపిక చేసినందుకు తాను పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని రాజు తెలిపారు.

ఉపాధి కూలీ భార్యకు రూ. 50వేలు అందజేత

తలుపుల : మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీ జె.ఆదినారాయణ అకస్మాత్తుగా మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 50వేల ఎక్స్‌గ్రేషియాను సోమవారం ఎంపిడిఒ సమక్షంలో ఉపాధి కూలీ భార్య జంపన గంగోజమ్మకు అందజేశారు.



గంగోజమ్మకు నగదు అందజేస్తున్న ఎంపిడిఒ

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని నాగినాయనిచెరువు గ్రామంలో సోమవారం బోయ హరినాథ్ భార్య అశ్విని(26) ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. హరినాథ్ బేల్దారి పని చేసు కుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అశ్విని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ రమేష్‌బాబు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ముదిగుబ్బ : మండలంలోని దొరిగల్లు గ్రామానికి చెందిన రైతు కేతిరెడ్డి నరసింహారెడ్డి(38) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. నరసింహారెడ్డి వ్యవసాయం, మోటారు మరమ్మతులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. సోమవారం ఓ రైతు పొలంలో మోటార్ స్టార్టర్ బాక్సు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. అతడికి భార్య, ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం.. ఒకరి అరెస్టు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిబ్బంది దాడులు చేసి కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు పెనుకొండ ఎక్సైజ్ సిఐ సృజనబాబు తెలిపారు. వివరాలు.. రొద్దం మండలంలోని బండ్లపల్లిలో సోమవారం సిఐ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేసి విక్రేత మంజును అరెస్టు చేసి 95 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారన్నారు. దాడుల్లో ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుళ్లు రమేష్, సల్మాన్‌రాజు, కానిస్టేబుల్ హరిప్రసాద్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ధర్మవరం ఎక్సైజ్ పరిధిలోని బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో కర్నాటక మద్యం, బెల్ట్ షాపులు, నాటుసారా విక్రయాలపై ఎక్సైజ్ సిఐ ఎన్.చంద్రామణి సిబ్బందితో దాడులు చేశారు. చిల్లకొండాయపల్లిలో ఒకరిని అరెస్టు చేసి అతడి నుంచి 20 మద్యం బాటిళ్లు, బత్తలపల్లి మండలంలోని రామాపురం బస్టాండ్ వద్ద ఇంకొకరిని అరెస్ట్ చేసి 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని రిమాండ్‌కు పంపామన్నారు. దాడుల్లో ఎస్ఐలు నాగరాజు, చాంద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న డీఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గాయపడిన చిన్నారికి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్న పోలీస్ సిబ్బంది

మండలంలోని గంట్ల మారెమ్మ కనుమ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను హిందూపురం డీఎస్పీ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. గోరంట్ల–ధర్మవ రం ప్రధాన రహదారిలో ధర్మవరం వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో అనంతపురం నగరానికి చెందిన దేవేంద్ర, అతని కొడుకు శరత్ గాయపడ్డారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న డీఎస్పీ కెవి.మహేష్ తన వాహనాన్ని ఆపి గాయపడిన తండ్రీ కొడుకులను పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని సిబ్బందికి జత చేసి అనంతపురం తరలించారు. పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ధర్మవరం ఆర్టీసీ అధికారులు, పోలీసులు పరిశీలించారు.

డ్రైయినేజీలపై ఆక్రమణలు తొలగించండి : కమిషనర్

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

డ్రైయినేజీ కాలువను పరిశీలిస్తున్న కమిషనర్

పట్టణంలోని 7వ వార్డులో సోమవారం నగర పంచాయతీ కమిషనర్ కమిషన్ జి.శ్రీనివాసులు పర్యటించారు. డ్రైయినేజీలను పరిశీలించి వెంటనే పూడికతీత చర్యలు చేపట్టాలని ఇన్‌ఛార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ టి.పవన్‌కుమార్‌ని ఆదేశించారు. అలాగే దర్గా సర్కిల్ నుంచి ఘనగిరి స్కూల్ వరకూ డ్రైయినేజీ కాలువపై ఉన్న మెట్లు, కాంపౌండ్ వాల్, రాంప్స్, ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-కదిరి టౌన్

కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులు

ఇటీవల కర్నాటకలోని గౌరి బిదనూరులో నిర్వహించిన 6వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కదిరి విద్యార్థులు సత్తా చాటారని మాస్టర్ అక్బర్ అలీ తెలిపారు. కథస్ విభాగంలో 15 మంది పాల్గొనగా అసద్, మిస్బాద్, తరుణ్, హానిక, ఫైజా, మానస, భవ్య, ఇషిత గోల్డ్ మెడల్స్, వర్షిత, సాయికార్తీక్, యశ్వంత్, తేజవర్ధన్, మోక్షిత్‌సాయి, లోక్షిత, ప్రాక్షి సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరికి నేషనల్ కరాటే టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనాథ్ ధ్రువీకరణ పత్రాలు, మెడల్స్ అందజేశారు. మాస్టర్ అలీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు మొబైల్స్, టీవీ, చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ వ్యాయామం, కరాటే, వాకింగ్, రన్నింగ్ ఇలా ఏదో ఒక దానిలో సాధన చేస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కరాటే కోచ్ రియాజ్ పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారిణి తనిఖీలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రమైన సోమందేపల్లిలోని హోటల్స్, బేకరీ, టీ స్టాల్స్, జనరల్ స్టోర్స్‌లను సోమ వారం ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమా తనిఖీ చేసి నిర్వాహరులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు ఆహార సంబంధిత నియమ నిబంధనలు పాటించాలని, ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఒకసారి వినియోగించిన వంట నూనెను తిరిగి వినియోగించరాదని, బేకరీ యజమానులు అధిక మోతాదులో కలర్స్ ఉపయోగించరాదని, ఫ్రిజ్‌లను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. మాంసాన్ని ఫ్రిజ్‌లో ఉంచి ప్రజలకు అమ్మరాదన్నారు. లాభాపేక్షతో కాకుండా ప్రజారోగ్యం మేరకు ప్రతిఒక్కరూ ఆహార సంబంధిత సర్టిఫికెట్ నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించినా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. .

హోటల్‌లో తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమా

టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు ధీమా

కదిరిలో సభ్యత్వ నమోదు చేస్తున్న ఎస్‌టియు నాయకులు

మడకశిరలో సభ్యత్వ నమోదులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ప్రజాశక్తి-కదిరి టౌన్

వంద రూపాయల టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు ధీమా అని పార్టీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఇర్ఫాన్ తెలిపారు. పట్టణంలోని 26వ వార్డులో సోమవారం కౌన్సిలర్ ఎంఎస్.ఫయాజ్ అలీఖాన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇర్ఫాన్ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను కార్యకర్తలకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే టిడిపి పార్టీ శ్రేణులకు కొండంత అండగా నిలబడేందుకు బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగేలా ప్రభుత్వం పాలన అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మైను, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక వినాయకనగర్‌లో చేపట్టిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దలింగప్ప, హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, బూత్ కన్వీనర్ కిష్టప్ప, మండల కార్యదర్శి సూర్యనారాయణ, నాయకులు కోతల మూర్తి, మద్దిలేటి, రామంజి, డీలర్ బాలు, గుడిపల్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి : గుండుమల

మడకశిర : టిడిపి సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి సూచించారు. పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో సోమవారం సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. గుండుమల మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. సభ్యత్వ నమోదు ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, గణేష్, కుమారస్వామి, మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, అగళి జడ్పిటిసి ఉమేష్, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాల విడుదలపై హర్షం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాల విడుదలపై సోమవారం ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి హర్షం వ్యక్తం చేసింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 26వేల మంది ఉద్యోగులకు ఆర్థిక భద్రత కలిగించే చర్యగా నిలుస్తుందన్నారు. అలాగే సమ్మెకాలపు నాటి ఒప్పందాలు అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, ఎపి స్టేట్ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

ముస్లిముల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

పుట్టపర్తి క్రైమ్ : పట్టణంలో ముస్లింల శ్మశానవాటికకు వెంటనే స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌కి వినతిపత్రం ఇచ్చారు. పుట్టపర్తిలో ఉర్దూ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. షాదీమహల్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో శామీర్, అసిన్, కుళ్లాయప్ప, సయ్యద్, ఫక్రుద్దీన్, దాదాఖలందర్ పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పిఆర్‌సి, డిఎ, ఆర్జిత సెలవులు, బకాయిలు తక్షణమే చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పుట్టపర్తి, ఎనుములపల్లి, వెంగలమ్మచెరువు, గోకులం, చెర్లోపల్లి, కర్నాటక నాగేపల్లి, తదితర పాఠశాలల్లో సోమవారం ఆయన ఉపాధ్యాయ సమస్యలు సేకరిస్తూ, సభ్యత్వాలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్‌కుమార్ ,జిల్లా కార్యదర్శి రవిచంద్ర, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, వెంకటరమణ నాయక్, కె.శ్రీనివాసులు, హెచ్ఎం వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రఘువీరా, గుండుమల, శ్రీనివాసమూర్తిలకు సన్మానం

ప్రజాశక్తి-గుడిబండ

మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస మూర్తిలను సోమవారం పారిశ్రామికవేత్త కసాపురం చిత్తయ్య దంపతులు శాలువాలతో సన్మానించారు. మండలంలోని హెచ్.గొల్లహాట్టి గ్రామానికి చెందిన కసాపురం చిత్తయ్య, భాగ్యమ్మ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని చిత్తయ్య శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, నాయకులు శివకుమార్, దుర్గేష్, జడ్పిటిసి భూతరాజు, కరికెర సర్పంచి శివన్న, తిప్పేస్వామి, దాసన్న, ఈరన్న, నారాయణప్ప, చంద్రప్ప, చిత్తప్ప, హేమరాజు, జయరాం, బాదిపల్లెప్ప, నాగభూషణ, ఈరన్న, రెడ్డప్ప, హేమరాజు, శివన్న, వెంకటేష్, భోజరాజు, నరసింహరాజు, ప్రకాష్ నాయక్, తిమ్మప్ప పాల్గొన్నారు.


గుండుమల తిప్పేస్వామి, శ్రీనివాసమూర్తిని సన్మానించిన చిత్తయ్య దంపతులు

పారిశుధ్య కార్మికులకు వేతనాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల (ఆయాలు)కు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో మహేష్‌కు వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు జెవి రమణ, మండల కన్వీనర్ టి.అయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు 4 నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ భారమైందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో వారు ఏమి కొనేటట్లు, ఏమి తినేటట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనం రూ. 6వేలు మాత్రమే ఇస్తుండడంతో కుటుంబాలు గడవడం కష్టమైందన్నారు. ఇకనైనా సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జంగమయ్య, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగవేణి, లక్ష్మీదేవి, చౌడమ్మ, జయమ్మ, అంజనమ్మ, వరలక్ష్మి, ఫరాన, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

మంత్రి సవితకు బిసి నేతల కృతజ్ఞతలు

మంత్రిని కలిసిన బిసి నాయకులు

ప్రజాశక్తి-మడకశిర

2024-25 బడ్జెట్‌లో బిసి సంక్షేమ శాఖకు రూ. 39 వేల కోట్లు కేటాయించడంపై రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితకు సోమవారం బిసి సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. నిధుల కేటాయింపునకు సహకరించిన సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, సవితకు కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో టిడిపి జిలా అధ్యక్షులు కుళ్లకుంట వడ్డే అంజనప్ప, దేవళ్ల మురళి, కుంచిటి వక్కలిగ సాధికార సమితి కన్వీయర్ విఎం. పాండురంగప్ప, వడ్డెర సంఘ జిల్లా అధ్యక్షులు మల్లెల జయరామ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్ యాదవ్, పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రామసుబ్బయ్య

వరి పొలాల పరిశీలన

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని వెంకటగిరి పాళ్యం రైతు సేవా కేంద్రం పరిధిలో చీడపీడల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను సోమవారం పుట్టపర్తి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.రామసుబ్బయ్య పరిశీలించారు. శాస్త్రవేత్త మాట్లాడుతూ సుడిదోమ నివారణ చర్యలను రైతులకు సూచించారు. సుడిదోమను తట్టుకునే వరి రకాలు సాగు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఏవో కెసి.చందన, ఎఇఒ ఎం.అశోక్‌కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది దేవి, మౌనిక, భానుశ్రీ, రైతులు ఉన్నారు.

చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-సోమందేపల్లి

సోమందేపల్లికి చెందిన చింతా హరి రెండు రోజుల క్రితం మదనపల్లిలో ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ విషయం తెలిసి సోమందేపల్లి తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి.హరి ఆధ్వర్యంలో ఆ సామాజిక వర్గం ప్రజలు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 15 వేలు అందజేశారు. వారు మాట్లాడుతూ చాలా మంది కార్మికులు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, అయితే పనికి తగ్గ వేతనం అందక రోజురోజుకీ వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చింతా హరి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గట్టా మహేంద్ర, రంగన్న గోపాల్, గూడూరు రమేష్, జగదీష్, గంగాధర్, శివ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

వైసిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక గీతానగర్‌కు చెందిన వైసిపి నాయకుడు డికె.నారాయణస్వామి రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంత తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలిసి సోమవారం వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు వారింటికి వెళ్లి నారాయణస్వామిని పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, ఎంపిటిసి సాయిరాం, గుడిపల్లి కళ్యాణ్, ఇమామ్‌వలి, ట్రాక్టర్ శ్రీరాములు, గాజుల సంజీవరాయుడు, వార్డు మెంబర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అవార్డు గ్రహీతకు ఎంఇఒ సన్మానం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని సోమవారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.అరుణాదేవిని ఎంఇఒ రమణప్ప, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫకృద్దీన్, ఈశ్వరయ్య, నారాయణ, సత్యనారాయణ, రఫీ, మదన్, అనుపమ, అనసూయ, అనురాధ, నాగలక్ష్మి, శంకర్, నరసింహా, నాగరాజు, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఎంఇఒ